దరఖాస్తులకు ఆహ్వానం

మొయినాబాద్, జూన్ 12: కేజీబీవీ ఇంటర్మీడియట్ కళాశాలలో మొదటి సంవత్సరంలో ప్రవేశాలు పొందడం కోసం బాలికల (విద్యార్థినిలు) నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని కేజీబీవీ ప్రత్యేక అధికారి హరీష ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండల పరిధిలోని నజీబ్‌నగర్‌లోని కేజీబీవీలో నూతనంగా ఇంటర్మీడియట్‌ను ప్రారంభించడం జరిగిందని, ఎంపీహెచ్‌డబ్ల్యు కోర్సును ప్రభుత్వం ప్రవేశపెట్టిందని చెప్పారు. ఆ కోర్సులో ప్రవేశం పొందే విద్యార్థులు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

అతిథి అధ్యాపకుల నుంచి..

కేజీబీవీ ఇంటర్మీడియట్‌లో ప్రవేశపెట్టిన ఎంపీహెచ్‌డబ్ల్యు కోర్సును బోధించడానికి అతిథి అధ్యాపకుల నుంచి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని ఆమె తెలిపారు. ఇందుకు బీఎస్సీ నర్సింగ్ చదివిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులు తీసుకోనున్నట్లు తెలిపారు. అదేవిధంగా ఇంగ్లిష్ సబ్జెక్టును బోధించడానికి పీజీ, బీఎడ్ విద్యార్హత ఉన్న వారి నుంచి దరఖాస్తులు తీసుకుంటామని పేర్కొన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు నజీబ్‌నగర్‌లోని కేజీబీవీ విద్యాలయంలో దరఖాస్తులు చేసుకోవాలన్నారు.

కేజీబీవీలో..

కడ్తాల్, జూన్ 12: మండల కేంద్రంలోని కేజీబీవీలో ఇంటర్ విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమంలో తరగతులు బోధించేందుకు, తాత్కాలిక మహిళా అధ్యాపకుల నియామానికి అభ్యర్థుల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు పాఠశాల ప్రత్యేకాధికారిణి అనిత గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు, ఇంగ్లిష్, గణితం, వృక్ష, జంతు, భౌతిక, రసాయన శాస్త్రాలను బోధించేందుకు తాత్కాలిక పద్ధతిన అధ్యాపకులను నియమిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. అభ్యర్థులు పోస్టు గ్రాడ్యుయేట్‌తో పాటు బీఈడీ కలిగి ఉండాలని, ఈ నెల 18వ తేదీ సాయంత్రంలోగా దరఖాస్తులను అందించాలన్నారు.

పిల్లలకు పోషకాహారం అందించాలి

ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సునీత

మొయినాబాద్ అంగన్‌వాడీ కేంద్రంలో పోషకాహారం పై అవగాహన కల్పిస్తున్న సూపర్‌వైజర్ సునీత

యాచారం : ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

మొయినాబాద్, జూన్ 12 : పిల్లలకు పోషకాహారం అందించినప్పుడే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సునీత అన్నారు. మొయినాబాద్ మున్సిపాలిటీ కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం అమ్మమాట అంగన్‌వాడీ కార్యక్రమంలో భాగంగా పిల్లలు ఆడుతూ నేర్చుకునేలా అభ్యాసన మూలాలు గురించి బొమ్మలు పుస్తకాలు, స్కూల్ కిట్టులో వస్తువులను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో కిచెన్ కార్డును ఏర్పాటు చేసుకొని చిన్నచిన్న కూరగాయల మొక్కలను నాటుకోవాలని చెప్పారు. కేంద్రాల్లో పిల్లలకు అర్థమైన రీతిలో పరికరాల ద్వారా అభ్యాసనం చేయించాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు అనసూయ, భవిష్యవాణి పాల్గొన్నారు.

ప్లే స్కూళ్లకు దీటుగా అంగన్‌వాడీ కేంద్రాలు

యాచారం : అంగన్‌వాడీ కేంద్రాలను ప్లేస్కూళ్లకు దీటుగా తీర్చిదిద్దాలని డీఆర్‌డీవోపీడీ శ్రీలత సూచించారు. మండలంలోని గున్‌గల్ గ్రామంలో అమ్మ మాట అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. అంగన్‌వాడీ కేంద్రంలో చిన్నారులకు ఎగ్ బిర్యాని వడ్డించారు. చిన్నారుల జాయినింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. చిన్నారులను అంగన్‌వాడీలో చేర్పించాలని కోరుతూ ర్యాలీ నిర్వహించారు. అంతకు ముందు అంగన్‌వాడీలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో సీడీపీఓ వినీతాదేవి, ఇన్‌చార్జి ఎంపీడీవో బాలశంకర్, ఏపీఎం సాంబశివుడు, సూపర్‌వైజర్ తులసి, సీసీ గణేశ్, అంగన్‌వాడీ వర్కర్లు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రాళ్లగండితండాలో..

కేశంపేట : మండల పరిధిలోని రాళ్లగండితండాలో గురువారం అమ్మ మాట.. అంగన్‌వాడీ బాట కార్యక్రమాన్ని ఐసీడీఎస్ కేశంపేట క్లస్టర్ సూపర్‌వైజర్ దివ్య సింగ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తండాలోని ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులకు అంగన్‌వాడీ పాఠశాల ఆవశ్యకతను వివరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను తప్పనిసరిగా అంగన్‌వాడీ కేంద్రం తోపాటు తండాలోని ప్రభుత్వ పాఠశాలకు పంపించాలని కోరారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి నీరు పోశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయుడు అబ్రార్, పంచాయతీ కార్యదర్శి శ్వేత, అంగన్‌వాడీ కార్యకర్త సుమతి పాల్గొన్నారు.

రాళ్లగండితండాలో..

సాగులో పంట మార్పిడి తప్పనిసరి

పెద్దఅంబర్‌పేట: రైతులతో కలిసి కరపత్రాలు ప్రదర్శిస్తున్న శాస్త్రవేత్తలు

పెద్దఅంబర్‌పేట, జూన్12: సాగులో పంట మార్పిడి చేపట్టడంతో అధిక దిగుబడి వస్తుందని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు రజినీకాంత్, అరుణలు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని బాచారం గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ, ప్రొఫెసర్ జయశంకర్ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు సంయుక్తంగా గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు ఎరువుల వాడకం, ఎరువుల ప్రయోజనాలు, దుష్ప్రభావాల గురించి చర్చించారు. నీటి ప్రాముఖ్యత, నీటి వినియోగ సమర్థత, వరిపంటలో పంట వైవిధ్యీకరణ యొక్క అవసరం, వాతావరణ పరిరక్షణకు మొక్కల పెంపకం ఎలా ఉపయోగపడుతుందనే అంశంపై శాస్త్రీయంగా రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి పల్లవి, వ్యవసాయ శాఖ విస్తరణ అధికారులు రఘుపతి, రైతులు పాల్గొన్నారు.

తగిన మోతాదులో నీటిని వాడాలి

యాచారం, జూన్12: రైతులు పంటలు పండించడంలో నీటిని తగినంత మోతాదులో వాడితే పంట దిగుబడి పెరుగుతుందని శాస్త్రవేత్త రాజేశ్వర్‌నాయక్ అన్నారు. గురువారం మండలంలోని నందివనపర్తి గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాతావరణ మార్పులకు అనుగుణంగా సాగులో ఆధునిక పద్ధతి వాడాలని సూచించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి రవినాథ్, రైతులు పాల్గొన్నారు.

యాచారంలో..

పాఠశాలల్లో నాణ్యమైన విద్య

షాబాద్, జూన్ 12: ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని మండల ప్రత్యేకాధికారి బాబుబేరి, ఎంపీడీవో అపర్ణ అన్నారు. గురువారం పాఠశాలలు పునఃప్రారంభం సందర్భంగా మండల కేంద్రంలోని హరిజనవాడ ప్రాథమిక పాఠశాల, సర్దార్‌నగర్ పాఠశాలలో ఎంఈవో లక్ష్మణ్‌నాయక్‌తో కలిసి విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫాం అందజేశారు. కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం గోవింద్, పీఆర్‌టీయూ టీఎస్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, సూపరింటెండెంట్ శారద, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్‌పర్సన్ సుశీల, ఏపీవో నర్సింహులు, పాఠశాల హెచ్ఎం అనంతప్రవీణ్‌రెడ్డి, ఉపాధ్యాయ బృందం, అంగన్‌వాడీ టీచర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

షాబాద్: విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, యూనిఫాం అందజేస్తున్న మండల ప్రత్యేకాధికారి బాబుబేరి, ఎంపీడీవో అపర్ణ, ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్

హైతాబాద్‌లో...

బడిబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని హైతాబాద్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు వసంత ఆధ్వర్యంలో గుడి మల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చంద్రశేఖర్ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్కులు, యూనిఫాం పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఖాజామియాపటేల్, జనార్దన్‌రెడ్డి, నాయకులు మల్లయ్యగౌడ్, యాదయ్య, సతీశ్, కృష్ణ, సత్తయ్య, విద్యా కమిటీ చైర్మన్ రజియాబేగం పాల్గొన్నారు.

తుర్కయాంజాల్ : మున్సిపాలిటీ పరిధి ఇంజాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్య పుస్తకాలను ఎమ్మెల్యే రంగారెడ్డి పంపిణీ చేశారు. కార్యక్రమంలో అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, నాయకులు ధన్‌రాజ్‌గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

కమ్మగూడలో..

కమ్మగూడలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలను మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ అయిలయ్య పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

చేవెళ్లలో..

చేవెళ్ల టౌన్ : చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ మాడల్ స్కూల్, జూనియర్ కళాశాలలో ప్రైవేట్ సంస్థ నిర్మించిన భోజనశాల, మౌలిక వసతులను ఎమ్మెల్యే కాలె యాదయ్య ప్రారంభించారు. అనంతరం బడి – బాట కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (బాలికలు) విద్యార్థులకు యూనిఫామ్, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పెంటయ్య గౌడ్, వైస్ చైర్మన్ రాములు, చేవెళ్ల మాజీ ఎంపీపీ విజయలక్ష్మి రమణారెడ్డి, మాజీ జడ్పీటీసీ మాలతి కృష్ణారెడ్డి, చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకటరెడ్డి, మాజీ ఎంపీటీసీ రాములు, పార్టీ మండల అధ్యక్షుడు వీరేందర్‌రెడ్డి, మున్సిపల్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్, గుడిమల్కాపూర్ డైరెక్టర్ పాండుయాదవ్, మోహన్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

సన్మానం..

షాద్‌నగర్‌టౌన్ : పాఠశాలల ప్రారంభం సందర్భంగా పట్టణంలోని జిల్లా పరిషత్ కుంట ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్స్, పాఠ్యపుస్తకాలతో పాటు ఏకరూప దుస్తులను ఎంఈవో మనోహర్, ప్రధానోపాధ్యాయురాలు భాగ్యమ్మతో కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అందజేశారు. అదే విధంగా పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులు, వారి తల్లిదండ్రులను సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, నాయకులు తిరుపతిరెడ్డి, బస్వం, ఇబ్రహీం, కృష్ణ, మాధవులు, అర్జున్‌లక్ష్మణ్, దిలీప్, ప్రవీణ్, రాజేశ్, రవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కేశంపేట : మండల పురిధిలోని దత్తాయపల్లి, పాపిరెడ్డిగూడ గ్రామాల్లో మండల విద్యాధికారి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో కేశంపేట ఇన్‌చార్జి ఎంపీడీవో కిష్టయ్య పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన చేపడుతున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కె.శ్రీశైలం, అరుణ, రామకృష్ణ, పంచాయతీ కార్యదర్శులు రాఘవేందర్ పాల్గొన్నారు.

మొయినాబాద్ : మండల పరిధిలోని కనకమామిడి జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో గురువారం మండల విద్యాధికారి మల్లయ్యతో కలిసి పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. అదేవిధంగా పెద్ద మంగళారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కొంపల్లి అనంతరెడ్డి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ జగన్మోహన్‌రెడ్డి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు. చిలుకూరు ప్రభుత్వ పాఠశాలలో ఎంఈవో మల్లయ్య, మున్సిపల్ కమిషనర్ ఖాజా మోహినిద్దీన్‌తో కలిసి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు పంపిణీ చేశారు.

మండలంలోని గున్‌గల్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు గురువారం యూనిఫామ్‌లను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అచ్యుత్‌రెడ్డి అందజేశారు. వారి వెంట సీసీ గణేష్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

- యాచారం, జూన్12

భూ సమస్యల పరిష్కారానికి కృషి

యాచారం, జూన్12: భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని యాచారం ఉప తహసీల్దార్ కీర్తిసాగర్ అన్నారు. మండలంలోని అయ్యవారిగూడ గ్రామంలో గురువారం రెవెన్యూ సదస్సును నిర్వహించారు. రైతుల నుంచి ఆయన దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మురళీకృష్ణ పాల్గొన్నారు.

ఇర్విన్ గ్రామంలో..

మాడ్గుల : మండల పరిధిలోని ఇర్విన్ గ్రామంలో తహసీల్దార్ వినయ్‌సాగర్ ఆధ్వర్యంలో గురువారం భూభారతి చట్టంపై రైతులకు అవగాహన సదస్సులు నిర్వహించారు. గ్రామంలో రైతుల నుంచి 141 దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ తెలిపారు. కార్యక్రమంలోని డిప్యూటీ తహసీల్దార్ రాజశేఖర్ రెడ్డి, అధికారులు, రైతులు శ్రీనివాస్ రెడ్డి, వెంకటయ్య గౌడ్, శ్రీశైలం గౌడ్, శీను పాల్గొన్నారు.

కడ్తాల్ : మండల పరిధిలోని ముద్విన్‌లో రైతు వేదికలో డీటీ ఆధ్వర్యంలో రెవెన్యూ సదస్సు నిర్వహించారు. ఈ మేరకు ప్రజల నుంచి 58 దరఖాస్తులు స్వీకరించినట్లు డిప్యూటీ తహసీల్దార్ ఆదిత్యరాజు తెలిపారు. కార్యక్రమంలో ఆర్ఐ రాజురెడ్డి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

యాచారం : అయ్యవారిగూడలో రైతుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్న డిప్యూటీ తహసీల్దార్ కీర్తిసాగర్

కేశంపేట : మండల పరిధిలోని వేముల్‌నర్వ, నిర్దవెల్లి గ్రామాల్లో రెవెన్యూ అధికారులు గురువారం సదస్సులను నిర్వహించారు. నిర్దవెల్లిలో 3, వేముల్‌నర్వలో 9దరఖాస్తులు వచ్చాయని, మొత్తంగా ఆయా గ్రామాల్లో నిర్దవెల్లిలో 20, వేముల్‌నర్వలో 17దరఖాస్తులు వచ్చినట్లు తహసీల్దార్ ఆజంఅలీ తెలిపారు.

మొయినాబాద్ : మున్సిపాలిటీ పరిధిలోని చిలుకూరు గ్రామంలో తహసీల్దార్ గౌతంకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు 57 దరఖాస్తులు రాగ, మొయినాబాద్ మండల పరిధిలోని కనకమామిడి గ్రామంలో డిప్యూటీ తహసీల్దార్ వినోద్ ఆధ్వర్యంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సుకు 123 దరఖాస్తులు వచ్చాయి.

ఆమనగల్లు : మండల పరిధిలోని పోలేపల్లిలోని రైతు వేదిక భవనంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో రైతుల నుంచి 27 దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని అడిషనల్ గిర్దావర్ అయ్యూబ్ తెలిపారు. కార్యక్రమంలో మండల రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

చేవెళ్ల రూరల్ : మండల పరిధి ఖానాపూర్, అంతారం గ్రామాల్లో తహసీల్దార్ కృష్ణయ్య, డీటీ రాజేంద్ర, శంకర్ పల్లి మండల పరిధి టంగటూర్, సింగపూర్ వార్డులో తహసీల్దార్ సురేందర్, కార్యాల సిబ్బంది ఆధ్వర్యంలో గురువారం రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. పలువురు అందజేసిన దరఖాస్తులను కొన్ని వాటిని పరిష్కరించి ప్రొసీడింగ్స్ అందజేశారు.

ఎరువుల గోదాం ప్రారంభం

హాజరైన ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

అబ్దుల్లాపూర్‌మెట్, జూన్ 12 : మండల కేంద్రంలోని బాటసింగారం రైతు సేవా సహకార సంఘం నిర్మించిన ఎరువుల గోదాంను ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై చైర్మన్ చేగూరి భరత్‌కుమార్‌తో కలిసి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. చైర్మన్ భరత్‌కుమార్ మాట్లాడుతూ రైతులకు మరిన్ని సేవలందించేందుకు పాత ఎరువుల గోదాం జాతీయ రహదారి విస్తరణలో పోతున్నందున ముందు చూపుతో 4 నెలల్లో సుమారు రూ. 16లక్షలతో నూతన ఎరువుల గోదాంను నిర్మించడం జరిగిందని తెలిపారు. గడిచిన 14 నెలల కాలంలో రూ. 31 కోట్ల వివిధ రకాల రుణాలను రైతులకు అందించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి, వైస్‌చైర్మన్ చౌదరిమెట్టు భాస్కర్‌చారి, సహకార సంఘం వైస్ చైర్‌పర్సన్ మల్లమ్మ జంగమయ్యయాదవ్, హయత్‌నగర్ సహకార సంఘం చైర్మన్ కృష్ణారెడ్డి, మాజీ జడ్పీటీసీ దాస్‌గౌడ్, సంఘం డైరక్టర్లు బాలనర్సమ్మ, బాల్‌రెడ్డి, బాలనర్సింహ, శ్రీనివాస్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, రాములుయాదవ్, లక్ష్మమ్మ, మహిపాల్‌రెడ్డి, మేనేజర్ ఐలేశ్‌యాదవ్, నాయకులు మహేందర్‌గౌడ్, ఎండీ గౌస్‌పాషా, భాస్కర్‌గౌడ్, మేడిపల్లి వెంకటేష్‌గౌడ్, రైతులు ఉన్నారు.

ఎరువుల గోదాంను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

సీసీ కెమెరాల ఏర్పాటుకు విరాళం

కడ్తాల్, జూన్ 12: తలకొండపల్లి మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లి గ్రామానికి చెందిన కల్వ నాగరాజు గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు రూ.20 వేల విరాళాన్ని గురువారం తలకొండపల్లి ఎస్ఐ శ్రీకాంత్ అందజేశారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్‌రెడ్డి, నాయకులు రేణురెడ్డి, కృష్ణయ్య, శేఖర్, శశిపాల్‌రెడ్డి, చెన్నయ్య, కొండల్, బలరాం, మహేశ్, సాయి, పోలీస్ సిబ్బంది జాషువా పాల్గొన్నారు.

బస్‌షెల్టర్ ఏర్పాటు చేయండి

అబ్దుల్లాపూర్‌మెట్: బాటసింగారంలోని జాతీయ రహదారి వద్ద బస్‌షెల్టర్ లేక ప్రయాణికులు, కళాశాల, పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డికి గ్రామానికి చెందిన మహేష్‌గౌడ్ గురువారం వినతి పత్రం సమర్పించి బస్‌షెల్టర్ నిర్మించాలని కోరారు.

నక్షబాట కబ్జా.. ఫిర్యాదు

కేశంపేట, జూన్ 12 : నక్షబాటను కబ్జా చేయడంతో స్మశానవాటికకు వెళ్లేందుకు దారిలేకుండా పోయిందని మండల పరిధిలోని నిర్దవెల్లి గ్రామస్తులు కేశంపేట తహసీల్దార్ ఆజంఅలీకి గురువారం ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. గ్రామానికి చెందిన నాగారం రఘుపతిరెడ్డి నక్షబాటను కబ్జా చేశాడని, ఈ విషయమై పలుమార్లు అతనికి చెప్పినా ఫలితంలేకుండా పోయిందన్నారు. ఈ విషయమై సంబంధిత అధికారులు స్పందించి కబ్జాకు పాల్పడిన రఘుపతి రెడ్డిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఫిర్యాదు చేసినవారిలో నాగారం నారాయణరెడ్డి, నర్సింహ, జయసింగ్, నాగరాజు, సత్యనారాయణ, జంగయ్య, పద్మోజీ, తిరుపతయ్య, బద్దులాల్ పాల్గొన్నారు.

రైతు భరోసా పథకానికి దరఖాస్తులు చేసుకోవాలి

షాబాద్ మండల వ్యవసాయశాఖ అధికారి వెంకటేశం

షాబాద్, జూన్ 12: రైతు భరోసా పథకానికి దరఖాస్తులు చేసుకోవాలని మండల వ్యవసాయశాఖ అధికారి వెంకటేశం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్తగా భూమి పట్టా అయిన రైతులు, ఇప్పటివరకు రైతు భరోసా పొందని వారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇందుకోసం పట్టాదారు పాసుపుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్, దరఖాస్తు ఫారం జతచేసి ఈ నెల 20వ తేదీ లోపు షాబాద్‌లోని వ్యవసాయశాఖ కార్యాలయంలో అందజేయాలని కోరారు.

ప్రభుత్వ భూమిలో ఫెన్సింగ్ తొలగింపు

కేశంపేట, జూన్ 12 : మండల పరిధిలోని చింతకుంటపల్లి గ్రామంలోని సర్వే నెంబర్ 98లో ప్రభుత్వ భూమిని ఆక్రమించుకోవాలన్న ఉద్దేశంతో కాంగ్రెస్ నేత వేసిన ఫెన్సింగ్‌ను రెవెన్యూ అధికారులు గురువారం తొలగించారు. మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ చెన్నకేశవులు ఆధ్వర్యంలో గ్రామస్తులు ఘటనా స్థలానికి పెద్ద సంఖ్యలో చేరుకొని ఫెన్సింగ్ స్తంభాలను పూర్తిగా తీసివేశారు. ఎవరైనా ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని ఆర్ఐ హెచ్చరించారు. అధికారులు స్పందించి కోట్ల రూపాయల విలువైన భూమిని కాపాడడంపట్ల గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రమేశ్‌యాదవ్, పారేశ్ యాదవ్, మల్లేశ్, రాజు, వినోద్, విగ్నేశ్, మల్లేశ్, అంజద్‌ఖాన్, యాదయ్య, రైతులు పాల్గొన్నారు.

పాఠశాల భవనానికి పెయింటింగ్

తుర్కయాంజాల్, జూన్ 12: ఈ నెల 7వ తేదీన నమస్తే తెలంగాణ దిన పత్రికలో ప్రచురితమైన "సమస్యల వలయంలో సర్కార్ బడులు" కథనానికి స్పందించిన తుర్కయంజాల్ మున్సిపాలిటి పరిధి కమ్మగూడకు చెందిన బీఆర్ఎస్ నాయకులు గుండ్ల రాజిరెడ్డి కమ్మగూడలోని ప్రాథమిక పాఠశాల భవనానికి పెయింట్ కోరకు రూ.5000లను గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు జంగయ్యకు అందజేశారు.ఈ సందర్భముగా రాజిరెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల వసతుల ఉన్నాయని ప్రస్తుతం సరైన వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కోంటున్నారని తెలిపారు.పాఠశాల భవనం పెయింటింగ్ కోరకు ఆర్థికం సహాయం అందజేశానని భవిష్యత్‌లో పాఠశాల అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గోన్నారు.

ఆరుట్ల పాఠశాలలో పెరిగిన అడ్మిషన్లు

మంచాల జూన్ 12 : తెలంగాణ పబ్లిక్ స్కూల్‌కు విద్యార్థుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతున్నదని బీఆర్ఎస్ నాయకులు రాము, ఎండీ జానీ పాషా అన్నారు. మంచాల మండల పరిధిలోని ఆరుట్ల గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా గ్రామస్తులు, వివిధ పార్టీల నాయకులు పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెంచేందుకు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఎన్జీవో సంస్థ వారు పాఠశాల అభివృద్ధి కోసం రెండు కోట్ల నిధులు కేటాయించడంతో విద్యార్థులకు సరిపడా మౌలిక వసతులు కల్పిస్తున్నారని చెప్పారు. దీంతో ఆరుట్ల పాఠశాలలో గతంలో 570 మంది విద్యార్థులు ఉంటే ఈ విద్య సంవత్సరంలో ఇప్పటికే 400 మంది కొత్త విద్యార్థులు పాఠశాలలో అడ్మిషన్లు తీసుకున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ సలాం, మల్లేశ్, ఎండీ అమీర్, ప్రభాకర్, శేఖర్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో పశువులు మృతి

కొందుర్గు, జూన్ 12: విద్యుత్ షాక్ తో పశువులు మృతి చెందిన సంఘటన జిల్లెడు చౌదరిగూడ మండలంలోని జిల్లెడు గ్రామంలో గురువారం చోటుచేసుకుంది. బాధితుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన మిదిగడ్డ రాఘవకు చెందిన గేదె, చించెటి సాయిలుకు చెందిన రెండు గేదెలు, చించెటి ప్రభాకర్‌కు చెందిన పాడిఆవు విద్యుత్ పాక్‌తో మృతి చెందాయని ఆవేదన వ్యక్తం చేశారు. వంట పొలాలలోని బోరు బావుల కోసం వేసిన విద్యుత్ వైరు తెగిపడడం వల్లన పశువులు గడ్డి మేసుకుంటూ వెళ్లి ప్రమాదానికి గురైనట్లు బాదితులు తెలిపారు. ఒకే గ్రామానికి చెందిన నాలుగు పశువులు మృతి చెందడంతో గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. విద్యుత్ అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ లోపం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయని మండల వా